## ఏయూ శతాబ్ది వేడుకల్లో భాగంగా

# అనుబంధ విద్యా సంస్థల భారీ ర్యాలీ




**గాజువాక, జననేత న్యూస్:** ఏయూ శతాబ్ది వేడుకల్లో భాగంగా గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో అనుబంధ విద్యా సంస్థల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతంలో అనుబంధ సంస్థలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి ఏయూ శతాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించడం సహృద్భావ వాతావరణాన్ని తెలియ జేస్తుందన్నారు. ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొ జి.పి.రాజశేఖర్ మాట్లాడుతూ సంవత్సరాలుగా అనేక సదస్సులు నిర్వహించామని, ఇంటర్న్‌షిప్‌ల ద్వారా విద్యార్థులకు ప్రస్తుత



సమాజంలో ఉపయోగపడే సాంకేతిక, వైజ్ఞానిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులతో వారి అభిప్రాయాలు పంచుకొంటూ భవిష్యత్‌లో మెరుగ్గా రాణించడానికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంవీఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గాజువాకలోని ఆదిత్య, చైతన్య మహిళా, టీఎస్ఆర్ టిబికె, వీడీఏ, ఎస్‌బివిపి, సెయింట్ ఆన్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 1000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.

JANANETHA www.jananethanews.com జననేత NENU VINNANU - NENU VUNNANU